# శరద్రాత్రుల యథార్థ దృశ్యాలు

"లైఫ్ యమబోరింగ్ గా ఉందండీ! జీవితంమీద విరక్తికలుగుతోంది. ఏంచేయమంటారు?" అని అడిగాను స్కూల్లోనే పనిచేస్తున్న విద్వాన్ గార్ని.

"అదేమిటోయ్ - సరిగ్గా మీసకట్టైనా రాలేదు. నువ్వే అల్లాగంటే మా బోటివాళ్ళ మాటేమిటోయ్?" అన్నారాయన.

"అదికాదండీ; స్కూలునుంచి ఇంటికి వెళ్తే ఏమీతోచదు. మన ఊరికున్నదల్లా ఒక్కటే రోడు... షికారుకివెళ్ళ బుద్ధివేయదు. మళ్ళీ రాత్రి భోంచేసిరాగానే ఏమీతోచదు. ఎల్లాచచ్చేదండీ?"

"బి. యాస్. సి. పాసయ్యావ్! వేరే ఏమీ వ్యాపకం అలవాటు కాలేదూ?"

"చదివి నన్నాళ్ళూ, ఆ పుస్తకాల్లోది ముక్కున పట్టించుకొని, ఆ పరీక్షల్లో విడలించేయడానికి చేసేయత్నంలో ఇతరైపాలుగు గంటలూ చాలేవి కావు! ఇక వేరే వ్యాపకానికి టైం ఎక్కడేడిసింది?"

"అక్కడేవస్తుంది చిక్కు. పాశ్చాత్యులు చూడు. చిన్నప్పటినుంచీ ఏదో హాబీ డెవలప్ చేస్తారు......పోనీ ఇప్పుడే ఏదైనా ప్రారంభించకూడదూ?"

"ఏం ప్రారంభించమంటారు? సంగీతము మొదలుపెడితే మా ఇంటాయన లేచి వెళ్ళకొట్టాడు. చిత్రలేఖనం మాఇంటా, వంటా లేదు. కవిత్వం అసలు నా తత్వానికే పడదు."

"అదేమిటోయ్!...... పోనీ జనరల్ పుస్తకాలు చదవకూడదూ? అంతకన్న హాబీ ఏంకావాలి?"

"నా కింగ్లీషంటే తలనొప్పండీ"... అన్నా.

"తెలుగువే చదువు ఎంతసేపూ ఇంగ్లీషులోనిదే సారస్వతమనుకోవడం చాలా పొరపాటు. తెలుగు సారస్వతాన్ని కాలం కషంగా చదివావంటే - అంతకంటె వేరే వ్యాపకమెందుకోయ్? ...... సరే కాని కాపరం పెట్టేయకూడదూ? ఆ తోచకపోవడమేమిటో, తెలుస్తుంది."

"నాకు పెళ్ళికాలేదండీ" అన్నా నవ్వుతూ. "అది సంగతి, మరి ఆ మాట చెప్పవేం? ఇంకా పెళ్ళికాకపోవడమేమిటోయ్? నీ వయస్సులో నాకిద్దరు పిల్లలాయె!" అన్నారాయన ఓ పెద్ద 'ఫీట్' చేసినట్లు మొఖం పెట్టి!

"నాకు దాంపత్య జీవితమంటే తగని భయమండి. పెళ్ళిచేసుకోనని మావాళ్ళతో పోట్లాడి...నాపొట్ట నేను పోషించుకోగలనని...ఈ స్కూల్లో చేరానండీ ....."

"ఆరి తెలివి తక్కువవాడా! నీ జబ్బు కుదిరే మాత్రలిస్తానుండు" అని - ఓ ఐదారు పుస్తకాలు తీసుకొచ్చి ఇచ్చారు.

అవన్నీ 'మునిమాణిక్యం నరసింహారావు' గారివి. ఆ పుస్తకాలతో రూమ్ ముఖం పట్టా.

* * *

రెండు రోజుల్లో ఆ పుస్తకాలన్నీ చదివేశాను. రాత్రీ, పగలూ అనే వివక్షత లేకుండా అదేపనిగా చదవడం చూస్తే నాకే ఆశ్చర్యమేసింది.

## "పావనరాం"

నరసింహారావుగారు 'కాంతా'న్ని ఎంత మనోహరంగా చిత్రించారు! ఆ శరద్రాత్రులూ, ఆ మల్లెపూలూ...అన్నీ నన్ను కలవరపెట్టసాగాయ్! అనుభవించి నాయన మాట్లాడక ఊరుకోక నాలాటివాళ్ళ నిలా చంపడ మెందుకనిపించింది.

ఏమయితే నేం 'సంసారసాగరంలో భార్య అనే పదార్థం ఒక పెద్ద తిమింగలం' అనే నాకంటి మసకన్ని తుడిచి పారేశారు రావుగారు. ఆ, విసుర్లో, మరికొన్ని ప్రణయగాథలూ చిన్న చిన్న భావగేయాలుకూడా తిరగేశాను.

* * *

దసరాలకి మా ఊరు వెళ్ళాను...... యథా ప్రకారంగా మా అమ్మ ప్రారంభించింది——

"ఏరా! మరిమాట వినకుండా తయారవుతున్నావ్? - ఎప్పటికో అప్పటికి బుద్ధి మారకపోతుందా అని ఊరుకుంటున్నాం - 'బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా' పనికిరాదని ఊరికే అన్నారా మన వాళ్ళు? కొత్త 'కన్విన్సింగ్ మూడ్'లో, మాట్లాడింది.

"నరసింహారావు గారమ్మాయోయ్" (మునిమాణిక్యంగారు కాదు) "చక్కనిచుక్క. 'ఇస్కూల్ ఫేన్' పాసయింది. సంస్కారంకల కుటుంబం" అంది.

మునిమాణిక్యంగారి ధర్మమా అని చూపులకి బయలుదేరాను.

ఆ పిల్ల అచ్చు నాకు కాంతంలాగే కనబడిందంటే నమ్మండి.

తాంబూలాలు పుచ్చుకోవడమయింది.గి త్వరలోనే నా వివాహంకూడా ముగిసింది.

* * *

ఇంకా నేను కాపరం పెట్టలేదు.

'సంక్రాంతి'కి మా అత్త వారింటినుండి ఆహ్వానంవచ్చింది. సరే - నని బయల్దేరాను.

రైల్లో - రావుగారు వర్ణించిన ఓ ఘట్టం జ్ఞాపకంవచ్చింది. ఆయన ఓసారి కాంతం వాళ్ళ ఊరెళ్ళారు. కాంతానికి వయస్సొచ్చాక, రావుగా రావూరువెళ్ళడం అదే ప్రథమ పర్యాయంట. ఆయన తన గదిలో మంచంమీద పడుకునివున్నాడు. - నిద్ర నటిస్తూ. ఇంతలో కాంతం వస్తుందా గదిలోకి. మెల్లిగా ఆయన మంచాన్ని సమీపించి, మంచంపక్కనున్న కిటికీలోని బరిణకోసం, ఆయనమీదకి వంగుతుంది...... "ఎంత అదృష్టవంతుడో" - అనిపించింది.

నాకు ఏర్పరుపబడ్డ గదిలో విశ్రమించాను. యథాలాపంగా ప్రక్కకిటికీలోకి చూద్దును కదా! 'పౌడరుడబ్బా, స్నో,'... ఇత్యాదులన్నీ ఉన్నాయ్! వీటికోసం మా ఆవిడ రావాలి కదా...... మునిమాణిక్యం గారి 'థీరీ' ప్రకారం! - అని సాయంత్రం దాకా మంచాన్ని వదల్లేదు. ఐదయింది. ఇంతలో గుమ్మందగ్గర గాజుల చప్పుడయింది! ఓరకంట చూశాను. ఇంకెవరు? ...వెంటనే రెండు కళ్ళూమూసి బిగించేశాను. ఓరెండు నిముషాలే మీ చప్పుడు కాలేదు. తర్వాత మెల్లిగా నామంచాన్ని సమీపిస్తున్న పదపంకజ ధ్వనులు సన్నగా వినిపించసాగాయ్!

'నిజంగా ఏం బుర్రోయ్ రావుగార్ది?' అనుకున్నాను ఎదలో, మెల్లిగా. పదధ్వను లాగాయ్! ఒకనిముషం ఆగి (ఈలోపుగా ఆమె నామీదకి వంగుతుందని ఆశిస్తూ) కళ్ళు తెరిచి చూద్దును కదా!

(58-వ పేజీ చూడండి)

లకు వీళ్లంటే అభిమానం ఎక్కువటగా. బంధువులు కష్టపడుతున్నారని తీసుకు వెడుతూండవచ్చు."

"అది కాదే. కాంతమ్మ చెప్పిందిలే. రెండురోజులైనా వచ్చాడో లేదో ఆ శ్రీనులు, గౌరితో వెకవెకలు, పకపకలు!" అంటూ ముసిముసి నవ్వులు నవ్వుతూ అమ్మలక్కలు మాటలు చెవుల్లో గింగురు మంటున్నాయి. అతని గుండెల్లో అగ్నిగోళాలు పగిలినంత బాధపడ్డాడు.

రాత్రి భోంచేసి, వ్యాకుల మనసుతో భీమన్న తాత దగ్గరకు వెళ్ళాడు శ్రీనులు సలహాకోసం. భీమన్న తాత అరుగుమీద వేసిన మంచంపై పడుకుని రామనామం జపించుకొంటున్నాడు.

"భీమన్న తాతా" అని పల్కరించాడు శ్రీనులు.

"రావోయి, శ్రీనులు. ఒక పట్టు ముక్కుపొడుం కావాలా?" అన్నాడు తాత హాస్యంగా.

"వద్దు. మీదగ్గరకు ఒక సలహాకోసం వచ్చాను." అన్నాడు శ్రీనులు దిగాలు మొగంతో.

తాత ముఖం గంభీరమయింది "నాకంతా తెలుసు శ్రీనులు" అన్నాడు.

"ఏంచెయ్యను తాతా యీ పరిస్థితుల్లో"

"సత్ప్రవర్తనులపై అపవాదులు మోపి సంతోషించడం సంఘం పరదా. మన బ్రతుకులపై తీర్పు చెప్పేది సంఘంకాదు. మన జీవితంలోని మంచిచెడ్డలు పరీక్షించే పరమాత్మ ఒకడున్నాడు. మానవ జీవిత సాఫల్యం పరమాత్మ సాన్నిధ్యం" అన్నాడు భీమన్న తాత ప్రశాంతవదనంతో.

శ్రీనులుకు ఏదో కొత్తశక్తి ఉద్భవించినట్లయింది ఆమాటలు వింటూంటే.

"నాకూతురు లేచిపోయిందని ఒకడు మండ తండ్రికి యీ రాంగజపం ఏమిటి అంటుంది సంఘం నారామజపం చూసి... దానికి నేనేమన్నా?" అన్నాడు తాత విచారంగా.

శ్రీనులు ఆశ్చర్యపోయాడు, తాత కూతురు దుర్గ లేచిపోయిందనేటప్పటికి.

"ఒకరి లోపాలు సన్నిహితులమీద మోపి, వారి జీవితాలు నాశనం చేయ సెంచడం సంఘం పరిపాటి. కాని ఎవరి పూర్వజన్మకర్మప్రకారం వారి జీవితం నడుస్తుంది. దానికి మనమేం చేయలేము. గుండెధైర్యంతో మనకు మంచిదిగా తోచినపని మనం చేయడం ఉత్తమం" అంటూ భీమన్న తాత తాను చెప్పవలసినది ఆఖరైనట్లుగా ముగించాడు.

"అవును తాతా అపవాదులు ఎదుర్కోడానికి గుండెధైర్యం అవసరం. సత్యం ఎప్పటికైనా బయటపడుతుంది." అన్నాడు శ్రీనులు. అదే నిశ్చయించాడు.

మర్నాడు ప్రొద్దున్న జట్కా బండి పేకేటి వారింటిముందు ఆగింది. గవరమ్మగారు, గౌరి, వేణు బండి ఎక్కారు కాంతమ్మగారివద్ద సెలవుతీసుకుని. శ్రీనులు ఎక్కగానే బండి టకటక నడిచింది. ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఇళ్లలోంచి తొంగి చూశారు వాళ్ళు వెడుతూంటే. బండి కదలిపోయాక కాంతమ్మగారు కళ్ళుచిల్లులు పడేటట్లు ఏడ్చింది.

బండి బజారులో ఆగింది. తాను పెళ్ళి మానుకున్నానని, సంబంధాలు చూడడము మానేయమని, గవరమ్మగారి కుటుంబాన్ని పరస్పర సహాయంకోసం బొంబాయి తీసుకు వెడుతున్నానని, వెంకన్నగారికి వ్రాసిన ఉత్తరంబజారుదగ్గర పోస్టులో వేశాడు శ్రీనులు.

బస్సు కదిలింది. గౌరి ఆనందంతో కలకల లాడింది. వేణు బస్సు వేగంలో వచ్చే పిల్లగాలి అనుభవిస్తూ ఉషారుగా యీల వేశాడు. గవరమ్మగారు తృప్తి నవ్వులు నవ్వింది.

చుట్టూ ప్రకృతి పరిసరాలు బస్సు వేగంలో వెనక్కు పరుగెత్తుతున్నాయి. ఆ గ్రామం ప్రకృతిలో నవ్యనూతన సౌదర్యం కనిపించింది శ్రీనులుకు. కాని పదిహేను సంవత్సరాల క్రిందటికీ నేటికీ ఆ గ్రామంలోని మానవ నైజం మాత్రం అధోగతికి పోతున్నట్టు స్ఫురించింది శ్రీనులుకు.

★


## రత్నపురుషవేష్టం

సువర్ణము, క్యాల్షియములు కలిపి తయారుచేయబడినది. శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ మేహ వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును అనేక యోగ్యతా పత్రాలు కలవు. ధర రు. 3-12-0 వి. పి. ఖ. 14.

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ—2.

## కళా శాస్త్రము

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము. తెలుగుభాషలో స్త్రీపురుషరహస్యములు ఫోటోలతో పోస్టుఖర్చులతోసహా రు. 1/- నేడే రు. 1/- మనియార్డరుద్వారా పంపండి. వి.పి.లేదు. రాయల్ ఫోటో కంపెనీ. 27. వీటు, జి. టి. మద్రాసు.


## ★ శరద్రాత్రులలో యదార్థదృశ్యాలు ★

(12-వ పేజీ తరువాయి)

"అక్కాయ్ పౌడర్ డబ్బా తెమ్మం" దన్నాడు. మా బావమరది.

'దిస్ ఈజ్ బేస్ ఇన్ గ్రాటిట్యూడ్' ...అన్న గిరీశంగారి పల్కులు గుర్తుకొచ్చాయ్!

కాపరంపెట్టేశాను.

మా ఆవిడ పేరు నాకు నచ్చలేదు. ఓ అనుకోడానికయితేనేం, నలుగురితో చెప్పుకోడానికయితేనేం......పిలవడానికయితేనేం...'కాంతం' అనే పేరు చూడండి. ఎంతమోజాగా వుందో! అలా గుండాలి.

నా 'మోషన్ మువ్ చేశాను'—

"అకేమిటండీ 'కాంతం' - 'గీతం' నూ. చక్కగా మావాళ్ళు పెట్టిన పేరుండీగా" అంది.

ప్రతీదానికీ గొడవతెచ్చుకోవడం నాకిష్టంలేదు. ఏమయితేనేం! నా తీర్మానం వీగిపోయింది.

* * *

ఇరవైరోజు తారీఖురాకుండానే జీతం డబ్బులు హుళక్కవుతున్నాయ్! ఇంటికి రాక!

ఓ రెండు సెలలు పంపారు కొత్తకాపురమని.....తర్వాత (వాళ్ళకి మాత్రం ఎక్కడినుంచి వస్తాయ్?)...మానేశారు.

బియ్యం, కాఫీపౌడరు, పంచదారా - ల బాధలు నానాటికీ అధికమవసాగాయ్! మరి 'యధార్థదృశ్యాల్లో' రావుగారు ఇవేమీ రాయలేదే? బహుశా 'ప్రీవార్' డేస్ (కొరియన్‌వార్) అని సముదాయించుకొన్నా! ఆయన గదిలో ఎల్లప్పుడూ! చంద్రుడు హాజరు!! మాగదిలో చంద్రకిరణాలమాట దేముడెఱుగు; సూర్యకిరణాలు కూడా రావాయె? దీనికితోడు దోమల బాధ.

పోనీ ఆయనన్న మల్లెపూలేనా కొనుక్కొని' వాసనలు చూసి మురిసిపోదామా అంటే.....మా ఊళ్ళో మల్లెపువ్వలే లేవు! విద్వాన్‌గార్నడిగితే... "ఇప్పుడేం మల్లెపూలోయ్! ఎండా కాలంలో కాని..." అన్నారు.

* * *

ఐనా ప్రతీదానికీ 'రావు' గారి పిాదపడి

## ★ శరద్రాత్రులలో యథార్థదృశ్యాలు ★

పడవడం నాకేం నచ్చినిపించలేదు. ఆయన 'అనుభవించానా నెమ్మదిరో' అని 'యథార్థ దృశ్యాలు' రాశారు. ఆయన చెప్పినవి 'బ్రాడ్అవుట్‌లుక్' తో తీసుకోవాలి కాని - 'మల్లెపూలు' లేవు! 'శరద్రాత్రుల్లో' మబ్బులేసి కొరువల్లని మేఘాలు కదలుతున్నాయ్ - నింగిలో...అంటూ 'సిలీ'గా 'కంప్లైయిన్' చేయడం నాకేంనచ్చలేదు.

నాలుగయిదుసెల్లు గడిచాయ్!

ఓ నాడు హడావుడిగా లొచ్చి, మా 'శ్రీమతి'ని తీసుకెళ్ళారు. శ్రీమతి చూలాలు!!

* * *

మళ్ళీ ఒంటరి జీవితం! ఎక్కడికే నా తప్పు చదివానా అని మళ్ళీ చదివాను. 'కొంతం కథలు'......అప్పంగా అవన్నీ నిజమనిపించింది. అయిందేదో అయింది; ఇకమీదటేనా ఆయనచూపిన మార్గాల్లోనా 'దాంపత్య' జీవితాన్ని దిద్దుకోదలిచాను. కొడుకుపుట్టితే 'రాధబాబ'ని ; కూతురు పుట్టితే 'రక్కుతల్లి' అని పేరు పెడదామని దృఢంగా నిశ్చయించుకున్నాను కూడా.

* * *

యథార్థదృశ్యాల్లో ఒక దృశ్యంలో రావుగారు చూలాలైన కొంతాన్ని పరిస్తారు. ఆవిడ పుట్టింటిలో ఉండగా వెళ్తారాయన క్కడికి. అక్కడామెకు 'మహారాణీ' గారిలాగ పరిచర్యలు సాగుతూంటై! కాలుతీసి, కాలుకదపనీరు వాళ్ళవాళ్ళు. 'ఏందర్జా' అనుకుంటుగాయన. 'వెళ్ళివస్తా' నని - రావుగారామెతో చెప్తే 'వద్దని' సూచించే - బరువైన లోతులుగల కళ్ళల తటాకంలాగున్న - ఆమె 'నయనా' లనుండి రెండు నీటి బిందువులు రాల్తాయ్!

సాగుండే గడ్డగట్టుకు పోయింది - ఆ ఘట్టం చదువుతూంటే.

* * *

నేను బయల్దేరాను - మా 'శ్రీమతి' ని చూడ్డానికి. రావుగారు దూరాలోచన లేకుండా రెండురోజులే సెలవుపెట్టి, వెళ్ళిపోయేటప్పుడు చాలా విచారించారు. నేనందుకు - పదిరోజులు సెలవుపెట్టా.

* * *

గుమ్మంలో దిగగానే మా అత్తగారు స్వాగతమిచ్చింది......"సమయానికే వచ్చావు నాయనా. దానికి రెండు రోజుల నుంచి దగ్గూ, రొంపా! కొస్త ఉష్ణంకూడా తగుల్తోంది. ఆయనకేదో 'ఇన్స్పెక్షన్'ట- 24 గంటలూ ఆఫీసే - కుర్రసెధవ వీడికేం తెలుస్తుంది" కొస్తదాన్ని ఆస్పత్రిలో చేర్పిద్దూ...?" అన్నాదావిడ—

నాకాళ్ళు చల్లబడ్డాయ్! డామిట్! కథ అడ్డంగా దిరిగింది, ఐనా ఏంచేయను? తీరావచ్చానా మరి? ఎల్లాగయితేనేం నానా అవస్థలూ పడి ఆస్పత్రిలో చేర్పించాను.

రెండుపూట్లా కారియర్ నాసుకెళ్ళి...భోజనం అంది చాల్సివచ్చింది.

'సెలవల్లేవని' మూడు రోజుల్లో తిరుగు ముఖంపట్టాను.

రావుగారు తిరిగి ఆయన ఊరెళ్తుంటే... ఆయనకి వెన్నెలలోని మేఘాలు...బృందావనంలో గోపికల్లాగ కనుపించాయట. నేనూ చూశాను! దట్టంగా మబ్బువేసిఉంది. మధ్యగా కదుల్తూన్న ఒ పెద్ద మేఘం, రామలక్ష్మణులనీాదకి వెళ్తున్న తాటకిలా గగుపించింది.

మళ్ళీ విద్వాన్ గారొస్తే మాట్లాడితే వొట్టు!! *

★

## ★ కాలక్షేపం ★

(5-వ పేజీ తరువాయి)

లేదు. అఖరుకు బొల్లిగద్దకూడా ఆకాశంలో ఎగురుటలేదు. మధ్యాహ్నం దాటింది. అపరాహ్ణమైంది. మూడుగంట లయ్యేసరికి మూర్ఛవచ్చినట్లుగా భజనచేస్తున్న దాసుగారువెనుకప్రక్కకువెల్లకిలపడిపోయినారు. పడిపోయేటప్పుడు మాత్రము "హా! కృష్ణా!" అన్నారు. అంతే—ప్రక్కనున్న జనం చూస్తూ ఊరుకోలేక, ఆయన ముఖంమీద చన్నీళ్లుజల్లి శిశిరోపచారాలు చేశారు. నిర్జలై కాదశిగా ఉపొక్కవాసం చేయుచున్న దాసుగారికి త్రాగడానికి వేడివేడి పాలు యిచ్చారు. అప్పుడు ఆయన తిరిగి కళ్ళుతెరచి, తన్మయుడై "గోపాలా! యిదే నీపాలా?" అనే కీర్తన ప్రారంభించారు. వెంటనే అక్కడవున్న జనం అంతా "శ్రీమద్రమారమణ గోవిందో హరి! దాసుగారికీ జై" అన్నారు.

అప్పుడు దాసుగారు యిలా అన్నారు. భగవాన్ కృష్ణపరమాత్ముని అనుజ్ఞఅయింది గాని, మీ అనుజ్ఞకాలేదు.

"ఎందుకీ మోహము నాపై? మీకెందుకీ మోహము?" అనే కీర్తన ఒకటి అప్పటికప్పుడు ఆశువుగా చెప్పారు. "ఇంతమంది యీ భూలోక జనులు నిన్ను చేరి నన్ను కోరి భజనచేయుచున్నారు. ఎక్కడనా భక్తులున్నారో అక్కడికే నేను వస్తాను అన్నాడు ఆపరమాత్ముడు.

"వాసిగ ధరలోనే
వసియించు గోపాల
దాసూడు ఇంపూగ"

అని శ్రీకృష్ణపరమాత్ముడే తిరిగి ... యిచ్చారని వివరి... ఒక చక్కని కీర్తనపైరీతిగా పాడి భజనచేశారు. ఆ మాటకు గ్రామస్థులందరూ పరమానందభరితులైనారు. మన దాసుగారు మనకు దక్కినారని సంతోషించినారు. ఆరోజునుంచీ ఆయనకు గోపాలదాసు గారు అనే పేరు స్థిరమైపోయింది. భక్తితో ఆయనకు ఆనాడు అర్పించిన కానుకలన్నీ విలువ కట్టితే, వందలుగాటి వేల కిమ్మతుగూడా అయిందన్నారు. అవన్నీ ఆయన యిల్లాలు భక్తి శ్రద్ధలతో భద్రంచేసింది. అటుతర్వాత ఆయన వేరేపెంకుటియిల్లు కట్టుకొని పిల్లకు మంచి సంబంధంచూచి వివాహం చేసి సుఖంగా ఉంటున్నారు.

ఆయనకు సాక్షాత్తుగా భగవంతుడేపుష్పక విమానం పంపించి ఏ విధమైన ఆయాసం లేకుండా ఆయనను, "అల వైకుంఠపురంబు" నకు అవలీలగా తీసికొని వెళ్తాడని విన్నప్పుడు కూడా ప్రజలందరూ ఆయన కేదో పెద్ద ఆపత్తు వస్తున్న దన్నట్లుగా భావించారు. ఆయన భార్యకూడా అదేరీతిగా భావించిందని పైకి కన్పించిన కంటి చెమ్మను బట్టి నమ్మవలసివచ్చింది. అటువంటి సందర్భంలో తలమీద తాటిపండుపడినా, గగనవీధిని గరుడ విమానంవచ్చినా, యీ మానవలోకానికి రెండూ పెద్ద గండము లే అన్నట్లుగా కన్పిస్తాయి. అందుకనే దైవం కూడా తరచు తలక్రిందులుగా కన్పిస్తాడు. దయామయుడైన దైవం దయ్యంలాగున కన్పిస్తాడు. దైవం క్రూరుడు కాడని గ్రహిస్తే, దైవోపహతుడనే వాడు లేడు."

★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.